వాగు

**************************************************

లోలోపల మట్టి మాట్టడకుండా కూర్చుంటుంది
పైపైన వాగు గల గల గల గలా ప్రవహిస్తుంటుంది

లోలోపల బండ రాళ్ళు నాచు పట్టి నిద్ర పోతుంటాయి
పై పైన గడ్డి పోచలు ప్రవాహంలో కొట్టుకుపోతుంటాయి

లోలోపల చేపలు కుటుంబాలతో నివశిస్తుంటాయి
పై పైన తెప్పలు మనుషులతో తరలిపోతుంటాయి

లోలోపల నల్లని చీకటి అలుముకుని ప్రవహిస్తుంటుంది
పై పైన తైతక్కలాడే కాంతి కిరణాలతో వాగు నవ్వుతూ వుంటుంది